నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం 8 డిసెంబర్ 2023
FRI DAY, DECEMBER 8, 2023
BHADRADRI KOTHAGUDEM

## ఈవీఎంల అదనపు గోదాము నిర్మాణానికి..
# ప్రతిపాదనలు అందజేయాలి

8వ పేజీలో

- గదుల మరమ్మతుల నిర్వహణకు ఎస్టిమేషన్లు పంపాలి
- ఈవీఎం గోదాము పరిశీలనలో భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక


ఈవీఎంలను పరిశీలిస్తున్న భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక ఆల

## కొత్త మంత్రివర్గంలో..
# ఖమ్మం జిల్లాకు అగ్రస్థానం

- ఉప ముఖ్యమంత్రిగా మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క
- మంత్రులుగా తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- జిల్లాలో ముగ్గురు ఎమ్మెల్యేలకు మంత్రులుగా అవకాశం రావడంతో కాంగ్రెస్ వర్గాల్లో హర్షం

5వ పేజీలో


ప్రమాణ స్వీకారం చేస్తున్న తుమ్మల


ప్రమాణ స్వీకారం చేస్తున్న భట్టి


ప్రమాణ స్వీకారం చేస్తున్న పొంగులేటి

రాష్ట్ర మంత్రివర్గంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సముచిత స్థానం లభించింది. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్కను ఉప ముఖ్యమంత్రి పదవి వరించింది. కాంగ్రెస్ తరఫున ఖమ్మం నుంచి గెలుపొందిన తుమ్మల నాగేశ్వరరావుకు, పాలేరు నుంచి గెలుపొందిన పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కూడా మంత్రివర్గంలో స్థానం లభించింది. జిల్లాలో ముగ్గురు ఎమ్మెల్యేలకు మంత్రులుగా అవకాశం రావడంతో కాంగ్రెస్ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. – ఖమ్మం, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)


పాల్వంచ : నీటిపాలైన వరిపంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

# నష్టం.. అపారం

- రైతులను ముంచిన మిగ్‌జాం తుపాను
- వర్షంతో నేలవాలిన పంటను కాపాడేందుకు యత్నం
- పొలాల నుంచి వరద నీటిని తొలగించిన రైతులు
- ఉమ్మడి జిల్లాలో కొనసాగుతున్న ఈదురుగాలుల ప్రభావం

రెండు రోజుల మిగ్‌జాం తుపాను రైతన్నలను కోలుకోకుండా చేసింది. వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న, చెరుకు, పొగాకు, కూరగాయల పంటలను నేలమట్టం చేసింది. కోయకుండా ఉన్న వరి గింజలను నీళ్లపాలు చేసింది. గురువారం వర్షం తగ్గడం.. పొడి వాతావరణం ఏర్పడడంతో పంట దెబ్బతిన్న రైతులు పొలాల్లో నిలిచిన వర్షపు నీటిని తొలగిస్తున్నారు. కల్లాలు, రోడ్లపై, కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యంపై కప్పిన టార్పాలిన్లు, పరదాలను తీసి చుట్టూరా తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టారు. నీటిలో కొట్టుకుపోయిన ధాన్యాన్ని దగ్గరకు చేర్చి పొడి ప్రదేశంలో మళ్లీ ఎండబెట్టారు. చేలల్లో ఏరకుండా ఉన్న పత్తి, మిర్చి పంట తడిసిపోయి రంగు మారిపోయింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసిన వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు.. ఉన్నతాధికారులకు నివేదికను సమర్పించారు. వరి కోతలతో పొలాల్లో ఉన్న వరిగడ్డి తడిసి ముద్ద కావడంతో ఎందుకూ పనికి రాకుండా పోయింది. వర్షం పూర్తిగా తగ్గిపోయినప్పటికీ ఈదురుగాలుల ప్రభావం కొనసాగింది.

– భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ)/ఖమ్మం వ్యవసాయం

5వ పేజీలో


కొణిజర్ల : నేలవాలిన మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న రైతుసంఘం నాయకులు

## గుర్తింపు ఎన్నికల్లో విజయఢంకా మోగిద్దాం

- సింగరేణిలో గులాబీ జెండా ఎగిరేలా ఐకమత్యంతో పనిచేద్దాం
- టీబీజీకేఎస్ నేతల సమీక్షలో గౌరవాధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత

8

## ప్రజలకు అందుబాటులో ఉంటాం..

అధికారం లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతాం..
ఓటువేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు: మాజీ ఎమ్మెల్యే సండ్ర

5

## గెలిచినా ఓడినా ప్రజలతోనే..

- ఎన్నికల్లో గెలుపోటములు ఎంతో సహజం
- ప్రజల తీర్పును స్వాగతిస్తున్నాం: హరిప్రియ

7వ పేజీలో